ఇంతకుముందు మంత్లీ స్టాఫ్‌కు యిచ్చే యింక్రిమెంట్సు పైనెలలో యిచ్చేవారు. అలాగాక యిప్పటినుండి జనవరినుండే క్రొంగ్రత్తకి అమలుజరుపుతారు.

గేట్ కీపర్స్, క్లిక్కర్లాయ్స్, వాచింగ్ బాయ్స్‌కు స్కేలు రు 30-1½ 45 క్యాంటీన్ కార్మికులు కూడా పై స్కేలుకుంటుంది (గతంలో పై అంతటికి రు 26/ లు చేసికొని వుండేవి స్కేలు వుండేదాడు) లారీ డ్రైవర్లకు రు 45 1½ 60, వ్యాన్ డ్రైవర్లకు రు 40 1½ 55 వాచ్‌మెన్‌కు రు 31 1-45 (గతంలో వారికి రు 26/ లు చెల్లిస్తుండి స్కేలు ఉండేదాడు)

ఈ చేసిన్సులోపాటు పొయింటుకు మూడు అడాల చొప్పున గ్రాట్ గ్రాట్యుయిటీపై కలుపుధర్యం యిస్తారు. ప్రస్తుతం పని 1 కి యిలా కలుపుధర్యం రు 61/- లు ఉంటూంది. ఇది కార్మికులకు కూడా కష్టమైంది.

అయితే యీ రేటు పొయింటుకు 19 వ పైలాగా వుండాలని, అలాగే మిగతా అన్ని రేట్లు వయాపైనలు లోనికి మార్చాలని యూనియన్ సూచించింది. ఇలా మార్చితే సంవత్సరానికి 8 వేల రూపాయలు అదనపు ఖర్చవుతుందని యజమానులు అంగీకరించలేదు. అయినా యితర ప్రాంతాలలో ఏ కరణ్రమలోనైనా అలా అమలు జరుపుతుంటే తెలిపి కొని ఏవిధం కేల్చు కొని నమూనా

పేకమిటీసిఫార్సులు

దివితాలూకా ఎన్ జి ఓ ల సమావేశంలో విమర్శ

అవనిగడ్డ, డిసెంబరు 31

ఇవి తాలూకా బాక్ గెజిటెడ్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం ఈ నెల 27వ తేదీ ఫొయంగాలం మజరిస్ట్రాక్ శ్రీ ఎం ఎ ఖాన్ గారి అధ్యక్షతన జరిగింది. తూర్పు కృష్ణాజిల్లా ఎన్ జి ఓ ల సంఘ కార్యదర్శి శ్రీ కె వి సోమయాజులు మాట్లాడుతూ పేకమిటీ ఇచ్చిన సిఫారసులు ఏవిధంగానూ లాభదాయకం కాదని, పెంపుచేసిన జీతాల స్కేళ్ళు కూడు మాత్రంగానే వున్నవని చెప్పి అలాగే నిరూపించారు. జీతాల పెంపు మూలంగా ప్రభుత్వానికి అదనంగా అవుతుందని అంచనా వేయబడిన కర్చు 14 కోట్లు రూపాయలు నిజంకాదని వారికి నిరూపించవలసిన అవసరం ఎంతైనా వుందని నొక్కి చెప్పారు.

కార్యదర్శి శ్రీ వరానియేలు గారు మాట్లాడుతూ జీతాలు పెంపు అనే పేరుతో చేయబడిన అన్యాయాన్ని ఎన్ జి ఓ లు సమైక్యతతో ఎదుర్కోవాలన్నారు.

1959 సంవత్సరానికి సూచన కార్యవర్గం ఎన్నుకోబడింది. అధ్యక్షులు యమ్ ఎ ఖాన్, ఉపాధ్యక్షులు శ్రీ యస్ బలరామమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ జి యస్ వరానియేలు, సంయుక్త కార్యదర్శి శ్రీ కె హెచ్ కోటయ్య, కోశాధికారి శ్రీ ఎ జగన్నాథశాస్త్రి, మరో 11 మంది సభ్యులు

కమ్యూనిస్టుపార్టికి

సూర్యాపేట తాలూకాలో శ్రమజీవుల కానుకలు

ఖమ్మం, డిసెంబరు 31

సూర్యాపేట తాలూకాలో కమ్యూనిస్టుపార్టీకి వివిధ గ్రామాల ప్రజలు 28 పుట్ల ధాన్యం, రు 1104 లు వాగ్దానాలు చేశారు అందులో 22 పుట్ల ధాన్యం, డబ్బులో ఎక్కువ భాగం వసూలైంది

తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ గత మూడంలో సమావేశమై పార్టీ నిధికోసం ఈ పంటల తరుణంలో 50 పుట్ల ధాన్యం (పుట్టికి 8 బస్తాలు) సేకరించాలనే నిర్ణయం తీసుకున్నది. కౌన్సిల్ నిర్ణయానుసారం తాలూకా పార్టీ కార్యకర్తలు యాతక్తు విరాళాల ఉద్యమంలో పాల్గొన్నది. డిసెంబరు 28 వ తేదీ నాటికి 28 పుట్ల ధాన్యం, రూ 1104/- వాగ్దానాలు వచ్చాయి.

ధాన్యంలో 22 పుట్ల ధాన్యం, డబ్బులో ఎక్కువభాగం వసూలైంది. మిగతా పోటాకు జనవరి 16 వ తేదీ నాటికి పూర్తిచేయాలని, పోటాకు అధికమించాలనికూడా ఈ నెల 28 వ తేదీ జరిగిన కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

కమిటీ వేసికట్టిన 22 పుట్ల ధాన్యం లో రెండుపుట్ల ధాన్యం వ్యవసాయ కూలీలు వరికోతలద్వారా, కుప్పలు కొట్టుటద్వారా శ్రమదానం చేసి కమ్యూనిస్టు పార్టీకి విరాళంగా యిచ్చారు. ఈ శ్రమదానంలో మూడువందలమంది వ్యవసాయ కూలీలు పాల్గొన్నారు. అలాగే వ్యవసాయ కూలీలు, చీనరైతాంగం, హరిజనులు చొరవగుణాన కమ్యూనిస్టు పార్టీకి ఏడు పుట్ల ధాన్యంవరకు విరాళంగా యిచ్చారు.

ఈ తాలూకాలో వ్యవసాయ కూలీలు, చీన ప్రజానీకం ఇంత పెద్ద ఎత్తున కమ్యూనిస్టుపార్టీకి విరాళం యివ్వడం అపూర్వం. తాలూకాలో విరాళాల సేకరణ ఒక ఉద్యమంగా కొనసాగుతున్నది.

వాగ్దానాలలోగూడా విరాళాలు యిచ్చిన గ్రామాలు నాగారం 11 బస్తాలు, వర్ధమానుకోట 2, కొత్తపల్లి 1, మామిడిపల్లి 2, ఫణిగిరి రు 200, యర్కారం 14, కాపెంల 2, కాపుకాపురం 16, రు 7, కామారం 8, దండుపల్లి, రు 10/ లు కాశర్లపాడు 2½, రు 150/ లు బాజిరెడ్డిగూడెం 15, రు 269/- లు కరిగొండ 15, తిలకపల్లి 1, పోలుచర్ల 3, చందుపట్ల 2, ఆర్వగూడెం 5, మూడలి 3, కొత్తగూడెం 2, చెట్టిగూడెం 5, అప్పన్నగూడెం 6, బోస్వారం 3, రు 25, కోటపాడు 5, రు 16, రాపిపాడు 10, రు 120, తిమ్మాపురం 18, రు 7, కర్నాకుపల్లి 11, రు 195, కెలుగుపల్లి 3, కొత్తగూడెం 8, గుమ్మడపల్లి 7, రు 50, రెడ్డిగూడెం 10, రు 5, కర్కదూడం 8½, గానుగబండ 3, రు 50, అన్నారం 24, మొత్తం ధాన్యం 228 బస్తాలు, రు 1104 లు

అంకాళమ్మ గూడూరు

కడపజిల్లా పులివెందుల తాలూకా అంకాళమ్మ గూడూరులో 168 మంది రైతుకూలీలు కమ్యూనిస్టుపార్టీ నిధికి గాను 17 ఎకరాలు జొన్న కోసి రు 60 లు విరాళంగా యిచ్చారు.

ఇరగవరం

కడపజిల్లా తాలూకా ఇరగవరం గ్రామం అఖిలాంధ్రపేట వ్యవసాయ కార్మికులు అరయకరం చెరకుపోడు తిరగదీసి రు 12 లు కమ్యూనిస్టుపార్టీకి విరాళంగా యిచ్చారు. ఇ చేసినపైకు కంబోయిన అచ్చన్నగారు రు 3 లు పార్టీకి విరాళంగా యిచ్చారు

వరకట్న నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తే

ప్రభుత్వ దృష్టికి తెచ్చి శిక్షింపజేయాలని తీర్మానం

విజయవాడ, డిసెంబరు 30

వరకట్న నిషేధ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నవారిని ప్రభుత్వ దృష్టికి తెచ్చి, తగినరీతిగా శిక్షించడానికి గాను సర్వర చర్యలు తీసుకోవాలని మొన్న యిక్కడజరిగిన ఆంధ్రప్రజా వరకట్న నిషేధ మహాసభలో తీర్మానించారు

వరకట్న దురాచార సర్వర నిర్మూలనకు తీసుకోవలసిన కార్యక్రమాన్ని సూచిస్తూ తగిన సలహా, సహకారాలు ప్రజానీకంనుండి, ప్రభుత్వం నుండి కోరారు

శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారి (ఎం ఎల్ సి) అధ్యక్షతన జరగబోయే మీటింగ్ ఎన్నుకొన్నారు

ఈ మహాసభలకు కాపనకభారతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రారంభోత్సవం చేశారు. శ్రీమతి ఎల్లాప్రగడ సీతాకుమారిగారు అధ్యక్షత వహించారు. ప్రతినిధి సభలు మహాసభలనుండి 40 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

తుంగభద్ర ఎగువ కాలువ పథకం

గుంతకల్లు కమ్యూనిస్టు కమిటీ తీర్మానం

గుంతకల్లు, డిసెంబరు 28

తుంగభద్ర ఎగువ కాలువ పథకాన్ని మొదట ప్రధానాంశంగా పూర్తి చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ గుంతకల్లు పట్టణ కమ్యూనిస్టుకమిటీ సమావేశం తీర్మానించారు.

పార్టీకి కాటికి ఒక పైసా పెట్టు కొనాలని, అందుకు అవసరమైన రు 1000లు మూడు నెలలో వసూలు చేయాలని తీర్మానించారు.

రూపాయకు రెండుశేర్లు చొప్పున అమ్మాలనే ఏర్పాటుకోసం నెల్లూరులో నిరాహారవ్రతం చేస్తున్న శ్రీ కంగరయ్యగారి ప్రాణాలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

గుంతకల్లు రో-ఆపరేటివ్ స్పిన్నింగుమిల్లు మేనేజమెంటువారు కార్మికుల న్యాయమైన కోర్కెలపట్ల చూపుతున్న మొండి వైఖరిని ఖండించారు

"పాడి" గ్రామ కాంగ్రెస్ నాయకుని దౌర్జన్యం

తిరుపతి, డిసెంబరు 30

చిత్తూరుజిల్లా చంద్రగిరి తాలూకా "పాడి" గ్రామంలో ఈనెల 28వ తేదీ ఛందగిరి తాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశం జరిగింది. ఆ సమావేశానంతరం రాత్రి 7 గంటలకు బహిరంగసభ ఏర్పాటు చేయబడింది. సభప్రారంభమైనది మొదలు గ్రామకాంగ్రెసునాయకుడు, స్థానిక కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ రామానిరెడ్డిగారి దగ్గరబంధువైన టి సిద్ధారెడ్డి, కొంతమందికి సారాయి త్రాగించి, సభలో అల్లరిచేయించారు. ప్రజలు పట్టుకొంటిని తెచ్చి చేయగా ప్రారంభంగా నింటూవుండగా, యితడు సహించక గ్రామానికి మెయిన్ స్విచ్ వద్దనున్న వోట ఫ్యూజులు పెరికి వేయించారు. మైక్ పనిచేయటం నిలిచిపోయింది. సభనుండి, కమిటీ సమావేశం జరిగే చోటికి పోకుండగా కారికాని, కాయకలను కొట్టేందుకు ప్రయత్నాలు చేశారట్టాయి. కాని స్థానిక పార్టీ మిత్రుల చాకచక్యంవలన, యిబన్ని విఫలమైనాయి.

"పాడి" గ్రామంలో కమ్యూనిస్టు పార్టీ కాళ ఏర్పడి, ప్రజలకొరకు కృషిచేస్తున్నది. స్థానిక కాంగ్రెస్ నాయకులు చేసే అన్యాయాలను బట్టబయలు చేస్తున్నది. ఇక గ్రామ కాంగ్రెసు నాయకుడు స్థానిక కాలనపథకాన్ని బంధుత్వంతో చేసే కాంట్రాక్టులలోని మోసం, ఈ మధ్య చేసినకొన్ని అన్యాయాలను గురించి కరపత్రాలు వేయడం, కొన్ని అన్యాయాలపై వివిధ ప్రభుత్వశాఖలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంతో యీ కాంగ్రెసువారి కెత్తిపోయి యిలా చేస్తున్నారు.

ఉనికిలి పంచాయితీ ఉప ఎన్నిక

ఉనికిలి, డిసెంబరు 31

కడపజిల్లా తాలూకా ఉనికిలి గ్రామపంచాయితీకి క వార్డుకు జరిగిన ఉప ఎన్నికలో శ్రీ కట్టిబోటి తిరపయ్యగారు గెలుపొందారు

శ్రీకాకుళంలో సాంస్కృతిక వారోత్సవాలు

శ్రీకాకుళం, డిసెంబరు 30

శ్రీకాకుళం గవర్నమెంట్ ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు డిసెంబరు 23, 24 25, 26 తేదీలలో అధ్యయన సాంస్కృతిక వారోత్సవాలు విజయవంతంగా జరుపుకొన్నారు.

శ్రీ వరసి హరాయ (డి బి యు ఒ పి యు) గారు వారోత్సవాలను ప్రారంభిస్తూ, ఆంధ్ర సంస్కృతి, దాని పుట్టుపూర్వోత్తరాలు చర్చించారు. వరకట్నం బ్రాహ్మణులు మొదలు కొని పన్న యిళ్ళలో తెలుగువారి సంస్కృతి, దాని విశిష్టత నొక్కి వక్కాణించారు. తరువాత కాలేజి విద్యార్థుల 'ఆకాశరామన్న' నాటకం ప్రదర్శించబడింది.

రెండవదినం తెలంగాణా యువకవి శ్రీ సి నారాయణరెడ్డిగారు కవిత్వమాధుర్యం మాట్లాడారు. వన్నయ్య నుండి శ్రీశ్రీ వరకు కవిత్వంలోని మార్పులను ముచ్చటించారు. తరువాత కవిత్వం ప్రతిబింబించదలచుకున్న నూతన ప్రాంతపథ చేయవలసిన 'హిరణ్యగర్భ' లో పేర్కొన్నవి, 'శర్వర కవితరాయలు' లో ఒకరపవిత్రతను పట్టాన్ని వివరించారు. విద్యార్థులకు సంగీతధోరణి 'నిమజ్జంగాలు' ప్రదర్శించబడినవి.

మూడవదినం ఆంధ్రాయూనివర్సిటీ రిజిస్ట్రార్ శ్రీ కూర్మా వేణుగోపాలస్వామి భారతీయోపాఖ్యానాలు రంగం మీద అభివృద్ధి అయిందీ, ఆంధ్ర నాటకరంగం భారతీయ నాటకాలపై యెలా ఆధారపడి వుందీ అనే విషయాలను వివరించారు. ఇవుడు "ఉత్తమనాటక ప్రదర్శనలను విశ్వవిద్యాలయములలోను, కళాశాలలలోను విద్యార్థుల చేతనే అభినయింపచేయవలసిన పద్ధతి" పేర్కొంటూ అంగర మూర్యారావుగారి 'సాత్రిందర్శన' చర్చకాగా ప్రదర్శించబడింది.

ఆఖరు దినం ఉదయం జడ్జి సుబ్బారావుగారు ఉపన్యసించిన తరువాత బహుమతిప్రదానం జరిగింది. ఆ రోజు 'దొంగ' ప్రదర్శించబడింది.

పెద్దాపురం పంచాయితీ కోర్టు ఉపఎన్నిక

పెద్దాపురం, డిసెంబరు 31

పెద్దాపురం పంచాయితీ కోర్టులో ఖాళీ అయిన స్థానానికి కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పూడిపల్లి కాశాంతారావుగారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు.

బడ్డీ వ్యాపారులపై అధిక పన్నులకు నిరసన

గుడివాడ, డిసెంబరు 28

గుడివాడలో బడ్డీ వ్యాపారులపై అధికపన్నులకు నిరసన తెలుపుతూ ఈ దినం బహిరంగసభ జరిపారు. అధికారులు బడ్డీ పన్నులు చెల్లించకుండా అధికారులతో మాట్లాడుతామని తప్పక రిపోర్టులు ఇచ్చుటకు ఆలోచించుచున్నట్లు తెలియచున్నది. గుడివాడ 'గ్రామాధికారులు ధాన్యపు వెయ్యి రూపాయలు గత సంవత్సరము ఎక్కువమొత్తములు వేసినప్పుడు ఉదంతాన్ని కమిటీ దృష్టికి తేబడింది.

శ్రీ పొట్నూల అప్పలస్వామిగారు అధ్యక్షత వహించారు. శ్రీ పార్లపల్లి లక్ష్మీనరసింహారెడ్డి, కొంపాటి అనంతరెడ్డి, కూరాళ్ళ సోమసుందరరావు గారలు మాట్లాడారు.

గుడివాడలో దాదాపు 500 బడ్డీలు వున్నాయి. చిన్నచిన్న వ్యాపారులు యీ బడ్డీలలో వ్యాపారం చేసుకుంటున్నారు. వీటిపైన గుడివాడ మునిసిపాలిటీ పన్నులు అధికం చేసింది. ఇదివరకు 10 రూపాయలు వుంటే ఈ సంవత్సరం 15 రూపాయలకు పెంచింది.

సభలు సమావేశాలు

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా వ్యవసాయ కూలీసంఘ కార్యనిర్వాహక వర్గ సభ్యుల, ముఖ్యకార్యకర్తల సమావేశం రేపు ఉదయం 10 గంటలకు 7 1-59 ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

• • •

కోడవలూరు తాలూకా యువజనసంఘ కార్యవర్గ సమావేశం జనవరి 4 వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు కోడవలూరు సంఘ కార్యాలయములో జరుగుతుంది.

• • •

గుంటూరు జిల్లా కాకి టెలిగ్రాఫ్ సర్వీసు మెంటు ఉద్యోగుల ప్రత్యేక సర్వసభ్య సమావేశము జనవరి 4 వ తేదీ సాయంత్రము 5 గంటలకు అప్పారావుపేటలో విద్యుత్సౌధ ఆవరణలో జరుగుతుంది.

లేఖలు

అడ్డగోలుగా పన్ను వసూళ్లు

మహాశయా,

గజ్వేల్ తాలూకాలోని గ్రామాధికారులు పన్నుల వసూళ్ళ సందర్భమున ప్రతి సంవత్సరము కైతారం మండలం ఒక్కొక్క గ్రామములో తండల యూపాయలు ఎక్కువ వసూలు గావించి బోరెడంత డబ్బును కొట్టివేసే ఆచారము గలదు. గత సంవత్సరము తహశీల్దారు గారికి కమ్యూనిస్టుపార్టీ పక్షాన వసూళ్ళలో గావించబడుచున్న ఈ అక్రమాలను గురించి వివరంగా మెమొరాండము ఇవ్వబడింది. దానిపై తాను తాలూకాలోని గ్రామాధికారులకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు అలా జరగకుండగ చూడాల్సిందని ఆజ్ఞ గావించారు. కమ్యూనిస్టుపార్టీ 10, 15 గ్రామాల కైతారాన్ని సమీకరించి అట్టి ఆజ్ఞలను అమలులో పెట్టింది.

తాలూకాలోని 60 గ్రామాల రైతులచేత అక్రమ వసూళ్ళు ఆపుచేసి తహశీల్దారుగారికి 5-12 58 తేదీన దరఖాస్తులు ఇప్పించబడినవి. దానిపై తాను గ్రామాధికారులకు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లకు ఆజ్ఞలు గావించారు. అలా చేసినప్పటికి తాలూకాలోని గ్రామాధికారులు ఆయాఫిర్కాల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, అమలులో పేటి పరకు పెట్టుకు అడ్డగోలుగా పన్నుల వసూలు చేయుటకు పూనుకొన్నారు.

ధర్మాపేడ్డిపల్లె, పిలూరు, చిన కిష్టాపురం, పెంటాపురం మొదలగు గ్రామాధికారులు పూర్వప్రకారం అక్రమవసూళ్ళకు పూనుకొన్నారు. గజ్వేల్ తాలూకా 8వ తహశీల్దారు గారి దృష్టికి తేబడినది. జనవరి మొదటివారంలో గ్రామాధికారులు వసూలుగావించిన పన్నులకు తహశీల్దారు దాఖలీ చేయుటకు నోటీసు నిర్ణయించబడినది.

అలా నిర్ణయించబడినప్పటికి ఆయా ఫిర్కా, రెవిన్యూఇన్‌స్పెక్టర్లుగాని, గ్రామాధికారులు గాని ఇక్కడ బందబస్తులై కైతారం గారికి చూపటం లేదు. తమ తమ ఇండ్లలో కూర్చుండి అడ్డగోలుగా వసూలు చేయుటకు పూనుకొన్నట్లు పార్టీపక్షాన తహశీల్దారుగారికి రెండుసార్లు వ్రాతపూర్వకంగా విజ్ఞప్తులు ఇవ్వబడినవి. డిసెంబరు 15 నుండి డిసెంబరు 30 వరకు తహశీల్దారు డిప్యూటీ తహశీల్దారు ఇతరులు తాలూకాలోని ముఖ్యకేంద్రాలకువెళ్ళి అక్రమ వసూళ్ళు జరగకుండా చూడవలసిన మని గ్రామాధికారులను హెచ్చరించుచు ఆజ్ఞలు గావించారు.

తాలూకాలోని కొందరు గ్రామాధికారులు పన్నుల వసూళ్ళకు పూనుకోగ తహశీల్దారు ఇచ్చి పన్నుల వసూళ్ళలో పార్టీవారు ఆటంకపరచుచున్నారని తప్పుడు రిపోర్టులు ఇచ్చుటకు ఆలోచించుచున్నట్లు తెలియచున్నది. చిన్నకిష్టాపురం గ్రామాధికారులు దాదాపు వెయ్యి రూపాయలు గత సంవత్సరము ఎక్కువవసూలుచేసిన్న ఉదంతాన్ని తహశీల్దారుగారి దృష్టికి తేబడింది.

నేను తూపురాన్, తిరాల్ల, బెంగపేట రెవిన్యూ ఫిర్కా గ్రామాలకు వెళ్ళి చూడగా, ఏ ఒక్క గ్రామము లోనైనా గ్రామాధికారులగాని, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లుగాని 5-12-58 తేదీ తహశీల్దారుగారి ఆజ్ఞను అమలు పెట్టుట లేదంటే యుద్ధం చేయుట లేదు. పార్టీ పక్షాన నేను తహశీల్దారు, డిప్యూటీ కలెక్టరుగారిదృష్టికి తేబడింది. వారు పెంటాపేట గ్రామాధికారులు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు తహశీల్దారు గారి ఆజ్ఞను ఎందుకు బుట్టదాఖలు చేశారో సమాధానాలు తీసికొని వారిపై తగుచర్య తీసికోగోరుచున్నాను.

పన్నుల వసూలులో కనూలు గానున్న అక్రమాధ్యక్ష రెవిన్యూ అధికారులపై వుంటుందని గుర్తించి, వారు తమ విధ్యుక్త కర్తవ్యాన్ని సరాసరి నెరవేర్చుటకు తగు చర్యలు తీసుకోగలరని కోరుచున్నాను.

ఇట్లు,

ఆకుట్ల రామచంద్రారెడ్డి, గజ్వేల్

వూటుకూరు రోడ్డు

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకా కొడవలూరుమండలం వూటుకూరు రోడ్డు చాలా అధ్వాన్నముగా వుంది. ఈ ప్రాంతము ప్రతి నిత్యము బస్సులు, లారీలు, బండ్లు విశేషంగా వచ్చుచుంటాయి. ఈ రోడ్డు విషయమై ఇరుగు పక్కల అధికారుల దృష్టికి తేబడింది. ఈ సంవత్సరం జిల్లా బోర్డులోనుండి హైవేసులు కొనసాగుతున్నవి. కనీసం ఈ సంవత్సరం కొడవలూరు, నిడమర్రు, వూటుకూరు మధ్య 8 ప్రక్కలలో ఒక్కొక్క హైలు సంతుష్టి హైవేసు కాకపోయినా రోడ్డు చేస్తారని నిర్ణయించినట్లు తెలిసింది.

ఈనాడు మరలా పై విషయాన్ని మనవిచేస్తున్నాను. కోవూరునుండి వూటుకూరు రోడ్డులోనికి వూటుకూరు రోడ్డు ఎక్కడ కలుసుకుంటుందో అక్కడ నుండి కొడవలూరు వరకు ఈ రోడ్డును జిల్లాబోర్డులో కలుపడములో కొంత సంతోషకరము జరిగినట్లు తెలుస్తున్నది. జిల్లా అధికారులు పై విషయాన్ని పరిశీలించి తగు న్యాయం కలగచేయవలసిందిగా కోరుచున్నాను.

పచ్చిపల్ల కృష్ణమూర్తి,
నిడమర్రు.

విశాఖపట్టణంలో శ్రీపురుషోత్తమ భోజన గృహానికి జిల్లాకలెక్టరు డిసెంబరు 28 వ తేదీ ప్రారంభోత్సవం జరిపారు. మంచిర నిర్మాణానికి రూ 15,0 0 లు పైగా ఖర్చయింది. దానిలో రూ 6 000 లు సెంట్రల్ సోషల్ వెల్ఫేర్‌బోర్డువారు భరించారు.

నెల్లూరుజిల్లా చందలూరిక్రిస్టియన్ పాలెం యువజనులు డిసెంబరు 28 వ తేదీ యువజనసంఘం స్థాపించుకొన్నారు. అధ్యక్షులుగా శ్రీ కొక్కిరాల కేస్సు, కార్యదర్శిగా శ్రీ యర్రంశెట్టి జాకాన్ ఎన్నికైనారు.

నేను సర్వదా కోరేవి...

సార్వేవారి ఛాకొలెట్లు

దేశంలో ఉత్పత్తి అవుతున్న వాటిలో శ్రేష్ఠమైనవి

సారే బిస్కట్ & ఛాకొలెట్ కం. లి.
పూనా-2

HEROS No. 86 TEL

కొత్త సంవత్సరంలో ఉక్కు ఉత్పత్తి పరిస్థితి

మునుపటికన్నా మెరుగు కాగలదని సర్దార్ స్వర్ణసింగ్

మద్రాసు, డిసెంబరు 31

భిలాయ్‌వద్ద సోవియటు నిర్మిస్తూన్న ఉక్కు కర్మాగార నిర్మాణం ఆలస్యం, ప్లానుప్రకారం సాగిపోతున్నదని కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనాల శాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ నేడు మద్రాసులో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ తెలిపారు ఈ ఉక్కు ఫ్యాక్టరీలోని తొలి ఫర్నేస్ మరొక వారంలోపుగానే పని ప్రారంభించగలదని కూడా ఆయన తెలిపారు (జనవరి 28 న తేదీన, భారత రిపబ్లిక్ ది నోత్సవం కాదు, ఈ మొదటి ఫర్నేస్ పని ప్రారంభిస్తుందని ఇది వరకే ఒక వార్త వెలువడింది)

భారత ప్రధాని నెహ్రూకీ, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్‌కూ మధ్య ఇటీవల ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయి. భిలాయ్ ఉక్కు కర్మాగార నిర్మాణం విషయమై ఈ లేఖలు నడిచాయి అనే దృష్టితో విలేఖరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ స్వర్ణసింగ్ మాటిగా జవాబివ్వలేదు, భిలాయ్ ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో పొంతేరా స్థాయిలో గాని, మరే స్థాయిలో గాని ఏలాంటి తిక్కలు ఉన్నదనే ఊహే కేవలం నిరాధారమయినదని మాత్రం అయనవన్నాడు

పశ్చిమ జర్మనీ సహకారంతో మోర్కాలా పద్దా, బ్రిటిష్ కారిపాయంతో దుర్గాపూర్‌పద్దా నిర్మాణమవుతూన్న తక్కిన రెండు ఉక్కు ఫ్యాక్టరీల పనికూడా సంతృప్తికరంగానే ఉన్నదని ఆయన అన్నాడు 1959 లో నిర్మాణ కార్యక్రమాలపాలన ఉక్కు సప్లయి మునుపటిన్న తృప్తికరంగా ఉండగలదనికూడా అన్నాడు

మోర్కాలాలోని తొలి బ్లాస్ట్ ఫర్నేస్ జనవరి ఆఖరున పరీక్షలకు సిద్ధం కావచ్చు నన్నాడు భిలాయ్ ఫ్యాక్టరీ మొదటిఫర్నేసూ మోర్కాలా మొదటి ఫర్నేసూ, ఈ రెండూ కూడా కొత్త సంవత్సరంలో ఉక్కునిచ్చు ఉత్పత్తిని ప్రారంభిస్తాయన్నాడు

ఉక్కు ఉత్పత్తిలో చైనా పద్ధతి

చైనాలో గ్రామాల్లోనే ఎక్కడికక్కడ బట్టీలుపెట్టి ఉక్కును ఉత్పత్తి చేస్తూన్నపద్ధతిని భారతదేశం కూడా అనుసరించడం గురించి విలేఖరులు శ్రీ స్వర్ణసింగ్‌ని ప్రశ్నించారు

ఆ పద్ధతులను పరిశీలించేందుకు ఒక నిపుణుల బృందాన్ని చైనా పంపించడానికి కేంద్ర ప్రభుత్వం నిశ్చయించిందని ఆయన జవాబు చెప్పారు "వారి పరిశీలన ఫలితంగా ఆ పద్ధతులు మన దేశానికికూడా పనికి వస్తాయని తేలినట్లయితే, వాటిని తప్పకుండా అనుసరిస్తాము" అని ఆయన అన్నాడు

చైనాలో ముడి ఇనుము, పొగ్గు మన దేశంలోకన్నా చాలా విస్తృతంగా లభ్యమవుతున్నదనీ, ఉక్కును తయారు చేయడానికి ఇనుము ఎంత ముఖ్యమో పొగ్గు కూడా అంత ముఖ్యమే అనీ ఆయన వివరించాడు అందువల్ల వివిధ ప్రదేశాల్లో పొగ్గూ, ఇనుమూ, ఒకచోట గనుక అభివృద్ధియితే మనదేశంలో కూడా ఉక్కు ఫ్యాక్టరీలను పలుప్రాంతాల్లో ఏర్పరచడానికి అవకాశం ఉంటుందని స్వర్ణసింగ్ వివరించాడు

పాత్రికేయుల సంఘ కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, డిసెంబరు 31

ఆంధ్రప్రదేశ్ పాత్రికేయుల సంఘ కార్యవర్గ సమావేశం జనవరి 6 వ తేదీన హైదరాబాద్‌లోని సంఘ కార్యాలయంలో జరుగుతుంది

పాత్రికేయుల వేతన సంఘం చేసిన కాంక్రీట్ ప్రతిపాదనలు ఈ సమావేశంలో చర్చింపబడతాయి

సభ్యులంతా తప్పక హాజరు కావాలని పాత్రికేయుల సంఘ కార్యదర్శి కోరుతున్నారు (వి వి)

విళంబినామ సంవత్సర
చాంద్రమాన మార్గశిరమాసం
బహుళ అష్టమి, రా 1-45
హస్త రా॥ 11 - 58

ఆంధ్ర నుండి కేరళ బియ్యం కొనుగోలు

ఇబ్బందులు తొలగాయని కేరళ మంత్రి శ్రీ జార్జి

తిరువనంతపురం, డిసెంబరు 31

కేరళ ఆహార పరిస్థితిని గురించి ప్రధాని నెహ్రూతో మా, కేరళ ఆహార మంత్రి శ్రీ గోవింద వల్లభపంత్‌తోనూ సంప్రతించేందుకు ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్‌తోపాటు ఢిల్లీ వెళ్ళిన రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ కె సి జార్జి నేడు తిరువనంతపురం తిరిగి వచ్చాడు

ఆంధ్రప్రదేశ్‌లో బియ్యం కొనడం విషయంలో కేరళ ప్రభుత్వానికున్న ఇబ్బందులు తాము ఢిల్లీలో జరిపిన చర్చల ఫలితంగా తొలగిపోయాయని శ్రీ జార్జి పత్రికా విలేఖరులతో ప్రసంగిస్తూ తెలిపాడు

ఆంధ్రలో మరొక మనేలు న్నుల బియ్యం కొనడానికి కేరళ ప్రభుత్వం నిశ్చయించిందనీ, కానిని ఏ ధరకు యిస్తారో తెలుపవలసిందిగా కోరిందనీ శ్రీ జార్జి వెల్లడిచేశాడు

బెల్‌గ్రేడ్‌లో రష్యా శాంతిసంఘం

బెల్‌గ్రేడ్, డిసెంబరు 31

సోవియట్ శాంతి సమితి ప్రతినిధివర్గం ఒకటి వారం రోజుల క్రిందట యుగోస్లావియా రాజధాని బెల్‌గ్రేడ్ వచ్చింది యుగోస్లావియాలో కమ్యూనిస్టుల నాయకత్వం కిందనున్న సోషలిస్టు సమ్మేళనం ప్రతినిధులతో ఈ వారం రోజులూ సంభాషణలు జరిపి నిన్న ఈ ప్రతినిధివర్గం నిన్న మాస్కోకు వెళ్లింది

సోవియట్, యుగోస్లావియాల మధ్య సంబంధాలు తిరిగి చెడిపిన తరువాత ఉభయదేశాల ప్రతినిధులూ కలిసి సాధారణ చర్చలు జరపడం ఇదే మొదటిసారి

ఈ చర్చల అనంతరం వెలువడిన సంయుక్త ప్రకటనలో ఇలా ఉంది

శాంతి సాధనకై పోరాటం విషయంలో ఉభయ ప్రతినిధివర్గాలు ఒకరి అనుభవాలను ఒకరికి తెలుపుకున్నారు ఆ పోరాటానికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించారు ప్రపంచమంతటా శాంతిని పటిష్టపరచడం విషయంలో ఉభయ దేశాలు పరస్పరం సహకరించడం గురించి కూడా చర్చలు జరిగాయి

శాంతి సంరక్షణకు సంబంధించిన ప్రధాన సమస్య అన్నిటి విషయంలోనూ ఉభయ ప్రతినిధివర్గాలూ ఏకాభిప్రాయం ఉన్నది అనేవిధంగా ఈ సమస్యలను పరిష్కరించడం విషయంలో పరస్పర సహకారం తప్పనిసరి అనే విషయంలోకూడా ఉభయులూ ఏకాభిప్రాయం ఉన్నది

యుగోస్లావియా సోషలిస్టు సమ్మేళనం కాదు సోవియటు సందర్శించేందుకు అంగీకరించాడు

విదేశీ టీ కంపెనీల లాభాల తరలింపు

పెద్ద ఎత్తున సాగిపోతున్నదని అస్సాం టీ కంపెనీ యజమానుల సంఘ ప్రకటన

కలకత్తా, డిసెంబరు 31

విదేశాలకు చెందిన టీ కంపెనీలు భారతదేశంనుంచి లాభాలను పెద్ద ఎత్తున తరలించుకు పోతున్నవని అస్సాం టీ కంపెనీయజమానుల సంఘం ప్రచురిస్తున్న బులిటెన్‌లో వెల్లడించారు

మనదేశంలోని విదేశీ టీ కంపెనీలు 1954 నుంచి 1957 వరకు మొత్తం రు 82.6 కోట్లను విదేశాలకు తరలించాయని, అంతకుముందు మూడేళ్ళలోనూ విదేశాలకు తరలించుకు పోయిన లాభాల మొత్తం రు 91 కోట్లు మాత్రమేనని ఆ బులిటెన్‌లో వివరించారు

1954 సంవత్సరం నుంచి లాభాల తరలింపు కార్యక్రమం చాలా పెద్ద ఎత్తున ప్రారంభమైంది

1951-52 సంవత్సరంలో రు 3.8 కోట్లు, 1952-53 లో రు 1.8 కోట్లు, 1953-54 లో రు 4.8 కోట్లు విదేశాలకు తరలించారు పోతే, 1954-55 లో మాత్రం మొత్తం 11.2 కోట్లు విదేశాలకు తరలించబడింది ఈ మొత్తంలో రు 10.4 కోట్లు లాభాలు, రు 81 లక్షలు డివిడెండ్లు కలవు

పొటాషియమ్ క్లోరేట్ ఫ్యాక్టరీ

మద్రాసు, డిసెంబరు 31

మద్రాసు రాష్ట్రంలో తిరునల్వేలి జిల్లాలోని అంబాసముద్రంలో ఒక పొటాషియమ్ క్లోరేట్ ఫ్యాక్టరీని నిర్మించి, యంత్రాలు సన్నివేశపరచడం గురించి చర్చించేందుకు మాస్కోనుంచి సభ్యులతో కూడిన సైనా ప్రతినిధివర్గం ఇక్కడికి వచ్చింది ఈ ఫ్యాక్టరీని సైనీయురంగంలో నిర్మిస్తున్నారు అది రోజుకు ఆరు టన్నుల పొటాషియమ్ క్లోరేట్‌ని ఉత్పత్తి చేస్తుంది

సైనా ప్రతినిధివర్గంవారు మద్రాసు రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ ఆర్ వెంకట్రామన్‌తో ఈ ఫ్యాక్టరీ నిర్మాణం గురించి చర్చించారు జనవరి 3 వ తేదీన వీరు అంబాసముద్రం వెళ్తున్నారు

సైనా ప్రతినిధి వర్గానికి నాయకుడు పెకింగ్‌లోని సైనా జాతీయ సాంకేతిక విజ్ఞాన సమితి కార్యనిర్వాహక డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ వాంగ్ మింగ్ చెన్ గారితడూ, ఉక్కు ఉత్పత్తి గురించి ఈ ప్రతినిధివర్గం కొన్ని ముఖ్యమయిన విషయాలు చేసినట్లు తెలుస్తుంది

కేరళరాష్ట్ర ప్రణాళికలు

శ్రీ సంబూద్రిపాద్ వివరణ

తిరువనంతపురం, డిసెంబరు 31

ప్రస్తుత పంచవర్ష ప్రణాళికలోని శాస్త్రీయ సంకల్పరాశికి కేరళ ప్రభుత్వం కొనసాగించే ప్రణాళికల క్రింద 18½ కోట్లరూపాయలను ఖర్చుపెట్ట నిశ్చయించామని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సంబూద్రిపాద్ నేడిక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశాడు నిధులు ఈ ప్రణాళికలకు కేటాయించినది 15 కోట్ల 54 లక్షలని తెలిపాడు

కేంద్ర ప్రభుత్వం నిర్వహించే ప్రణాళికలను మినహాయించి, రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళికలకు 21 కోట్లు ఖర్చు అవుతుందని మొదట్లో ఉజ్జాయింపుగా లెక్కవేశామని ఆయన వివరించాడు ప్రణాళికాసంఘం వారితో జరిపిన చర్చల తరువాత 18½ కోట్లు ప్రస్తుతానికి స్థిరపడిందన్నాడు

కేంద్రప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ టి టి కృష్ణమాచారి ఒక వారం రోజుల్లో కేరళ వస్తున్నారనీ, ఆయనతో తిరిగి చర్చిస్తామనీ, ఆ చర్చల ఫలితంగా మరికొంత సొమ్ము మంజూరు కావచ్చునని ఆశిస్తున్నామనీ శ్రీ సంబూద్రిపాద్ తెలిపాడు

బియ్యం టోకువ్యాపారం

ఢిల్లీలో ప్రధాని నెహ్రూతోనూ, ఇతర కేంద్రమంత్రులతోనూ కేరళ ఆహార పరిస్థితిపై కూడా, రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ కె సి జార్జి జరిపిన సంభాషణలను గురించి కూడా శ్రీ సంబూద్రిపాద్ ప్రస్తావించాడు

కేరళలో బియ్యం టోకువర్తకాన్ని రాష్ట్రప్రభుత్వమే నిర్వహించడం గురించి రెండుమూడు వారాల్లో నివేదికలన్ని తయారుకాగలవన్నాడు ఈలోగా ప్రైవేటు వర్తకులద్వారానే యీ వర్తకం సాగవలసి వుందన్నాడు

ఆంధ్రలో బియ్యం ధరలు కనీసం కంట్రోలు రేట్లకు తరగకైనా తగ్గవచ్చునని కేంద్రప్రభుత్వం అనుకుంటున్నదనీ, అలాజరిగే సూచనలు కనబడుతున్నాయనీ శ్రీ సంబూద్రిపాద్ అన్నాడు

కమ్యూనిస్టుల విషయమై నాజర్ ప్రత్యేక డిక్రీ

కైరో, డిసెంబరు 31

సిరియాలో కమ్యూనిస్టు పార్టీపై తీవ్రమైన చర్యలను తీసుకోడానికి మార్గదర్శక సభ్యులతో కూడ నియమించిన ఒక ఉన్నతాధికార కమిటీకి విశేషాధికారాలు నిస్తూ బాత్ అరబ్బు రిపబ్లిక్ అధ్యక్షుడు నాజర్ ఒక ప్రత్యేక డిక్రీని జారీచేస్తారని అనుకొంటున్నారు

నాజర్ నియమించిన ఉన్నతాధికార సంఘంలో బాత్ అరబ్బు రిపబ్లిక్ ఉపాధ్యక్షుడు అబ్దుల్ అతీఫ్ బోగ్దాది, మరొక ఉపాధ్యక్షుడు అఫ్లక్, హమారాని, కేంద్ర వ్యవహారాల శాఖామంత్రి జకారియా మొహిద్దీన్ మార్గదర్శక సభ్యులు

వీరు మార్గదర్శకులు నాజర్‌తో కలిసి తరచుగా కొన్నిరోజుల సమావేశాలు జరిపారు ఈ వారాంతంలోగా వీరు డమాస్కస్ వెళ్తున్నారు

రిట్రెంచిమెంటు వ్యతిరేకదినం

అలహాబాద్, డిసెంబరు 30

రైల్వే పనివారంతా జనవరి 6 వ తేదీన రిట్రెంచిమెంటు వ్యతిరేకదినం జరపవలసిందని అఖిలభారతరైల్వేమన్ కారి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్ అల్వారిస్ నేడొక ప్రకటన చేశాడు

నెహ్రూ సందేశం

(మన పేజీ తరువాయి)

కూడా నిల్వ వుండడం అవసరం ఫలితంగా గాలిపాటున పంట పోయినా పర్వాలేదని ఆదుకో గల్గుతాం

"ఒరిస్సాలో చేయాల్సినదంతా చేస్తూన్నా, ఈ రాష్ట్రం నెమ్మదిగా అభివృద్ధి చెందుతూన్నందుకు నాకు సంతోషం బియ్యం విషయంలో ఒరిస్సా మిగులు ప్రాంతం ఇది చాలదు ఒరిస్సా ఉత్పత్తి నంతా ఎక్కువ చేయాలి మన భూమినుండి ఎంతవరకు రాబట్టగలమో అంత సాధాన్ని రాబట్టగల్గాలి

'ప్రజలే మన సంపద'

"మన సంపద బంగారం కాదు మన ప్రజలే మన సంపద ప్రధానంగా సుశిక్షితులైన ప్రజలు మన సంపదగా ఎంచుకోవాలి పరిశ్ర మలు మనకు సంపద నిచ్చాయన్న సంగతి నిజమే అయితే తరిక్షీదు గాంధిన ప్రజలే ఆ ఫ్యాక్టరీలను నడుపుతున్నారన్న సంగతి మనం మరచిపోరాదు అందుకనే మన బాలబాలికల్ని, ప్రజల్ని విద్యావంతుల్ని చేయడానికి మనం కాయకష్టాల్ని కృషిచేయాలి ఇందుకు ప్రతిఫలంగా కూడ దేశసంపదను ఉత్పత్తి చేస్తాడు" అని ప్రధాని నెహ్రూ పేర్కొన్నాడు

పశ్చిమాఫ్రికాలోని మూడు దేశాలతో సమాఖ్య: ఫ్రెంచిసూడాన్, సెనిగాల్, ధోమే ప్రధానుల నిర్ణయం

బామకో, (ఫ్రెంచి సూడాన్) డిసెంబరు 30

ఫ్రెంచి వలసప్రాంతాలైన పశ్చిమ ఆఫ్రికాదేశాల్లోని ఫ్రెంచిసూడాన్, సెనిగాల్, ధోమేలు కలసి ఒకే ఒక సమాఖ్యగా ఏర్పడ నిశ్చయించాయి

ఇక్కడ మూడురోజులుగా సమావేశమవుతున్న పై మూడు దేశాల ప్రధానులు ఈ నిర్ణయానికి వచ్చారు ఈ విషయమై తమకు రాజ్యాంగ నిర్ణయసభలకు ఈ మార్గదర్శక ప్రధానులు ఒక ప్రతిపాదనను సమర్పించనున్నారు ఈ ప్రతిపాదన ప్రకారం ఈ మూడు దేశాల జాతీయ శాసనసభల అధ్యక్షులు, ఒక్కొక్క దేశం నుండి 10 మంది ప్రతినిధులతోను ఒక ఫెడరల్ రాజ్యాంగసభ ఏర్పడుతుంది

ఈ సమాఖ్యలో చేరనున్నదిగా ప్రధానులు మార్గదర్శక తరతర ఫ్రెంచి పశ్చిమాఫ్రికా దేశాలకు విజ్ఞప్తిచేశారు

ఫ్రెంచి పశ్చిమాఫ్రికాలో ఈ క్రింది దేశాలున్నాయి (1) సెనిగాల్ (2) ఫ్రెంచిసూడాన్, (3) మౌరిటానియా (4) ఫ్రెంచినైజీరియా (ఇది ఇటీవలే స్వాతంత్ర్యం పొందింది), (5) ఐవరీ కోస్ట్, (6) అప్పర్‌వోల్టా, (7) ధోమే (8) నైగర్

సెనిగర్ వైశాల్యం 197,161 చదరపు కిలోమీటర్లు జనాభా 30 లక్షల పైచిలుకుంటుంది

ఫ్రెంచిసూడాన్ వైశాల్యం 1,204,021 చదరపు కిలోమీటర్లు జనాభా 30 లక్షల 50 వేల పైచిలుకు

ధోమే వైశాల్యం 115,762 చదరపు కిలోమీటర్లు, జనాభా 1 లక్షా 50 వేల పైచిలుకు

ప్రస్తుతం పై దేశాల్లోని ప్రతి ఒక్కటీ గవర్నర్ అధికారం క్రింద వుంది తమకు మన్ పీ కాన్సిల్ సలహాదారుడుగా వ్యవహరిస్తోంది ఒక ప్రాంతీయ శాసనసభ వుంది

జీతాల స్కేళ్ళపై రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలోపాధ్యాయుల విమర్శ

హైదరాబాద్, డిసెంబరు 31

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వేతనసంఘ నివేదికలు ప్రభుత్వ ఉపాధ్యాయులకు చాల అసంతృప్తి కలిగించాయంటూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలోపాధ్యాయుల సంఘం కార్యవర్గం ఇటీవల సమావేశమై ఒక తీర్మానం చేసింది ఉపాధ్యాయులకు చూపించిన కనీసవేతనం జాతీయ కనీస ఉద్యోగాలకిచ్చిన మొత్తంతో సమానంగా వుందని వారా తీర్మానంలో విమర్శించారు ఏకీకరణ పేరుతో తెలంగాణాలోని జీతాల స్కేళ్ళను తక్కువస్థాయికి దించివేశారని విమర్శించారు ఎన్ని విన్నపాలు చేసుకున్నా అసలే రు 30-42 గా వున్న జీతాల స్థాయిని రు 26-40 లకు కోత కోశారని అన్నారు ప్రస్తుత జీతాలస్కేళ్ళంటే 30 సంవత్సరాల నాడు హైదరాబాద్‌లో వున్న వేతనాల స్కేళ్ళే ఎన్నో రెట్లు మెరుగని వారు విమర్శించారు

సమాజంలోని ఐదు శాతం మంది అభివృద్ధి సాధించకపోతే సాంఘికార్థిక విప్లవం భయం అని జస్టిస్ వరదరాజన్ అన్నాడు

యస్ యస్ యల్ సి పరీక్ష ఫలితాలు

విజయవాడ, జనవరి 1

నిన్న ప్రకటించిన యస్ యస్ యల్ సి పరీక్షా ఫలితాలలో ఈ క్రింది మార్పులు గమనించాలి

7017 నుండి 7022 అని వున్న చోట 7020 నుండి అని చదువుకోవాలి, 18843 బదులు 18844 అని చదువుకోవాలి

కేంద్రంలో సహకార మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ, డిసెంబరు 31

కమ్యూనిటీ డెవలప్‌మెంటుశాఖా మంత్రి శ్రీ నూరేంద్ర మజూందార్ నేడు ఇవ్వనుండి 'కమ్యూనిటీ డెవలప్‌మెంటు, సహకారశాఖల' మంత్రిగా వ్యవహరిస్తారనీ, డాక్టర్ పంజాబురావు దేశముఖ్ కేవలం వ్యవసాయశాఖ మంత్రిగానే వ్యవహరిస్తారని నేడొక పత్రికాప్రకటన వెలువడింది

కేంద్రంలోని మంత్రిత్వ శాఖలను ఈవిధంగానే మార్చడానికి నిర్ణయించారు

అన్ని రాజకీయపార్టీలకు ప్రవర్తన నిబంధనావళి అవసరమని ప్రసోషలిస్టు పార్టీ కార్యవర్గం తీర్మానించింది

తెండరు నోటీసు

కృష్ణాజిల్లా పామర్రు పంచాయతీ మినియంత్రణక్రమాన్ని సప్లయిచేయుటకు సీలుచేయబడిన తెండర్లు తి. 8-1-59 గురువారం సాయంత్రం 4 గంటలకు తరువాత యీ క్రింది పంచాయతీ పనిచేసిన వారిచే పామర్రు పంచాయతీ ఆఫీసులో, తీసుకోవలసిందిగా అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు చేరిన తెండర్లన్నియు హాజరయిన తెండరుదారుల సమక్షమున తెరవబడును ఇతర వివరములు ఆఫీసుపని వేళలలోపల తెలుసుకోవలెను

కె సంతేశ్వరరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
పామర్రు పంచాయతీ

ప్రజా వాహినిని విశేషంగా ఆకర్షించుతున్న 3 వ వారం

విమల్‌రాయ్ ప్రొడక్షన్స్
మధుమతి
(హిందీ)
దిలీప్‌కుమార్ - వైజయంతిమాల - జానీవాకర్
నిర్మాత దర్శకుడు విమల్ రాయ్ ★ ఫోటోగ్రఫీ: దిలీప్ గుప్త
ఆధునిక పద్ధతులలో నిర్మించబడిన
విజయవాడ - శ్రీనివాసమహల్‌లో
చూచి ఆనందించండి
— నవయుగ

హైకోర్టులో బస్సు యజమానుల రిట్

అభ్యంతరాలను పరిశీలించే అధికారం ముఖ్యమంత్రికి లేదని వాదన

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 31

కృష్ణాజిల్లాలో బస్సురూట్లను జాతీయం చేయటంపై వచ్చిన అక్షేపణను విచారించే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రికి లేదని వాదిస్తూ బస్సు యజమానులు హైకోర్టులో రిట్ పిటిషన్లు దాఖలు చేశారు

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారే ట్రాన్స్‌పోర్టుశాఖపై కూడా అధికారం నిర్వహిస్తున్నారు కనుక, కృష్ణాజిల్లాలోని బస్సు రూట్లను జాతీయంచేయాలని నిర్ణయించిన వ్యక్తికూడా ఆయనే కనుక, తన కేసు విషయంలో తాను జడ్జీగా వ్యవహరించరాదని బస్సు యజమానులు హైకోర్టులో దాఖలుచేసుకొన్న పిటిషన్లలో పేర్కొన్నారు

బస్సు యజమానుల తరఫున న్యాయవాదులు శ్రీ ఎమ్ శ్రీ నంబియార్, ఎమ్ ద్వారకనాథ్, ఆర్ సూర్యనారాయణ మున్నగు వారు వాదిస్తున్నారు

సరియైన దర్యాప్తు జరపకుండా కృష్ణాజిల్లాలో బస్సురూట్లను జాతీయం చేయటం సక్రమంకాదని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు దృష్ట్యా రాష్ట్ర ముఖ్యమంత్రి బస్సు యజమానుల అభ్యంతరాలను పరిశీలించిన మీదట, కృష్ణాజిల్లాలోని బస్సు రూట్లను జాతీయం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి పాఠకులకు విదితమే

హైకోర్టులో 29 మంది బస్సు ఓనర్లు దాఖలుచేసిన కాలంగు రిట్ పిటిషన్లను హైకోర్టు న్యాయమూర్తి శ్రీ బసిరెడ్డిగారు అడ్మిట్ చేసుకొన్నారు

యుద్ధం అసాధ్యం కాగలవాతావరణాన్ని సృష్టించకత్తి శాస్త్రజ్ఞుల తన్నదని మద్రాసు ఆర్థికమంత్రి

నాగపూర్‌లో కాంగ్రెసు మహాసభ కార్యక్రమం

నాగపూర్, డిసెంబరు 31

నాగపూర్‌లో జనవరి 6 వ తేదీ నుంచి ప్రారంభం కాబోతున్న కాంగ్రెసు 64 వ మహాసభకు సన్నాహాలు పెద్దఎత్తున సాగిస్తున్నారు ఈ మహాసభకోసం "అభ్యంకర్ నగర్"ను ప్రత్యేకంగా నిర్మిస్తున్నారు

జనవరి 6 వ తేదీన నాగపూర్‌లో కాంగ్రెసు కార్యవర్గం సమావేశమవుతుంది జనవరి 7 వ తేదీన ఎ ఐ సి సి సమావేశం జరుగుతుంది 8, 9, 10 తేదీలలో వివిధ నిర్ణయ సభలు జరుగుతాయి 9 వ తేదీన బహిరంగ సమావేశం జరుగుతుంది

నాటకాల చట్టం అమలుకు సలహాసమితి

మద్రాసు, డిసెంబరు 31

మద్రాసు నాటక ప్రదర్శనల చట్టాన్ని అమలు జరపడం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక సలహా సంఘాన్ని నియమించింది దీనికి మాజీ న్యాయమూర్తి శ్రీ వి వన్నిరాజుగారు అధ్యక్షులు సుప్రసిద్ధ గాయని, మద్రాసు శాసనమండలి సభ్యురాలు అయిన శ్రీమతి కె బి సుందరాంబాళ్, వి వి మదురం శ్రీ కె సూరంగ పాణి, మరొక ముగ్గురూ యిందులో సభ్యులు

విశాలాంధ్ర

సంపాదకవర్గం: పోలూరు హనుమంతరావు (అధ్యక్షులు) కాట్రగడ్డ రంగోపాలరావు ఏటుకూరు బలరామమూర్తి; విశాలాంధ్ర విద్యావర్ధక సమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రంగోపాలరావు స్వతంత్ర ఆంధ్ర ప్రింటర్స్ విజయవాడ